

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

గురువారం 24-09-2026 పేజీలు : 16


## నయీం హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

- ప్రధాన సూత్రధారి ఉమామహేష్ సహా ఇద్దరి పట్టివేత,
- మొత్తంగా అదుపులో 11 మంది నిందితులు,

2 పేజీలో...

## విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో సీఎం సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) : విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడంపై అధికారులను ప్రశ్నించిన సీఎం, డిప్యూటీ సీఎం, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి జీ 9 బొగ్గు అవసరమని తెలిపిన అధికారులు సింగరేణి లో జీ 9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ సింగరేణి నుంచి జీ 9 బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని తెలిపిన అధికారులు

జీ 9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో ఎలా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, దూరంగా ఎందుకు యాదాద్రి

11 పేజీలో...

## పిల్లల భద్రతకు యాజమాన్యం చొరవ చూపాలి

- బోథ్ మండలంలోని అన్ని పాఠశాలల్లో భద్రతా
- ప్రమాణాలపై అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టాలి
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి
- అలపాటి అచ్యుతానంద రెడ్డి



ఆదిలాబాద్ డెస్క్ (బోథ్) సెప్టెంబర్ 22 విజన్ ఆంధ్ర : బోథ్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని బోథ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అలపాటి అచ్యుతానంద రెడ్డి తెలిపారు.

8 పేజీలో...

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,

మేడ్చల్ మల్లికాజిగిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

2 పేజీలో...

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

- కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు
- వినాయక నవరాత్రి వేడుకలకు ఆహ్వానం.. పలు సమస్యలపై వినతిపత్రాలు
- నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.

3 పేజీలో...

## వరుస చోరీలకు పాల్పడుతున్న ఆరుగురి అరెస్ట్

### రూ.50 వేల నగదు, రెండు బైక్‌లు, కాపర్ వైర్, సెల్‌ఫోన్లు స్వాధీనం



బెల్లంపల్లి, సెప్టెంబరు 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి డివిజన్ పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను తాండూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.50 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 10 కిలోల కాపర్ వైర్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తాళం వేసిన ఇళ్లు, దుకాణాలతోపాటు వ్యవసాయ భూముల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు.

తాండూర్, భీమిని, బెల్లంపల్లి, నెన్నెల, తాళ్లగురిజాల, తిర్యాని, రెబ్బెన పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన చోరీ కేసులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు.

అరెస్టయిన వారిలో బండి నీలేష్, దూల రాజేశాం, మీసాల బిక్షపతి, దూల నవీన్, ఈగం రాజేష్, రెబ్బెన శ్రీకాంత్ ఉన్నారు. వారి నుంచి టూ 19 జీ 3474, ట్రూ 25 ఇ 0753 నంబర్లతో కూడిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు ఏసీపీ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో తాండూర్ సీఐ దేవయ్య, ఎస్ఐలు, సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుళ్లు టి.రాజేశ్వర్, ఎం.రాము, వి.తిరుపతిరెడ్డి, కానిస్టేబుళ్లు ఎం.విజయ్‌కుమార్, బి.తిరుపతిని ఏసీపీ అభినందించి నగదు బహుమతి అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



మేడ్చల్ మల్లికాజిగిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఈరోజు షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు.

ఈ సందర్భంగా వినాయక నవరాత్రి వేడుకల పూజా, నిమజ్జన కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. అలాగే నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు.

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



## -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,

మేడ్చల్ మల్లికాజిగిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు ప్రాంతాలలో జరగబోయే గణేశ్ ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.

# నయీం హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

## - ప్రధాన సూత్రధారి ఉమామహేష్ సహా ఇద్దరి పట్టివేత,

## - మొత్తంగా అదుపులో 11 మంది నిందితులు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో): బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో రౌడీషీటర్ మహమ్మద్ నయీం హత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారి సహా ముగ్గురిని నాగోల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.

ఖమ్మంకు చెందిన కె.ఉమామహేష్ అలియాస్ జేకే మహేష్ (34), సాయినగర్‌కు చెందిన మహమ్మద్ మున్నా అలియాస్ బోలే (47), ఖమ్మం జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దుగ్గిరాల కార్తీక్ (29)లను ఎల్.బి.నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు.

ఈ నెల 14న బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీమ్‌పై నిందితులు వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈ నెల 16న ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారి ఉమామహేష్ మాత్రం అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.



తాజాగా అతడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. నయీం, ఉమామహేష్ బాల్య స్నేహితులు. చిన్నతనం నుంచే నేరాలకు పాల్పడటంతో ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై రౌడీషీట్లు ఉన్నాయి.

# వరంగల్ విమానాశ్రయానికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టాలి

## జీవీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర ప్రవీణ్ నాయక్ విజ్ఞప్తి,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో): వరంగల్‌లో నిర్మాణం కానున్న విమానాశ్రయానికి ప్రపంచ బంజారా, గిరిజన సమాజాల ఆధ్యాత్మిక మార్గదర్శకులు, మహాగురు సేవాలాల్ మహారాజ్ పేరును పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జీవీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర ప్రవీణ్ నాయక్ కోరారు.

బంజారా సమాజానికి మహాగురు సేవాలాల్ మహారాజ్ అందించిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు చిరస్మరణీయమని, ఆయన పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టడం ద్వారా బంజారా, గిరిజన సమాజాల గౌరవాన్ని మరింత పెంచినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.

వరంగల్ విమానాశ్రయం ఉత్తర తెలంగాణకు కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం, వరంగల్ చరిత్ర--సంస్కృతికి ప్రతిబింబంగా ఉండేలా రూపకల్పన చేయడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు ప్రకటించింది.

అందువల్ల వరంగల్ విమానాశ్రయానికి మహాగురు సేవాలాల్ మహారాజ్ విమానాశ్రయం అనే పేరు పెట్టే అంశాన్ని ప్రభుత్వం






సానుకూలంగా పరిశీలించాలని కొర్ర ప్రవీణ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

మహాగురు సేవాలాల్ మహారాజ్ గారి పేరు ఒక విమానాశ్రయానికి పెట్టడం ద్వారా బంజారా జాతి చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం భవిష్యత్ తరాలకు చిరస్థాయిగా గుర్తుండేలా చేయాలి" అని ఆయన కోరారు.

# ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన లంబాడి సాయినాథ్‌కు ఘన సన్మానం

బైంసా : సెప్టెంబర్ 23: విజన్ ఆంధ్ర. బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన లంబాడి సాయినాథ్‌ను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సాయినాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ డిపార్ట్మెంట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్, ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పై రాజ్, వెంకటాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు లంబాడి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడగంటి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లంబాడి సాయినాథ్ మాట్లాడుతూ తనను నిర్మల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు తాలూకా ఇన్‌చార్జి బోస్లే నారాయణరావు పటేల్‌కు,



ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల గంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23,(విజన్ ఆంధ్ర ) : ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరానికి హాజరై శిబిరంలో అందిస్తున్న ఆయుర్వేద వైద్య సేవలు, వివిధ ఆయుర్వేద ఔషధాలను పరిశీలించి, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి ఆయుర్వేద వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జీవనశైలి మార్పుల కారణంగా వచ్చే రక్తపోటు, మధుమేహం తదితర అసంక్రమణ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన జీవన విధానం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్ల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించడం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అందిస్తున్న సేవల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపుకు సంబంధించిన రికార్డులు, పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సదరం శిబిరానికి వచ్చిన సికిల్ సెల్, ఎనీమియా బాధితులు, వారి తల్లిదండ్రులకు కూడా ఆయుర్వేద వైద్యం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. శ్రీధర్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డా.నీరజ, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ రాథోడ్, ఆయుష్ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత సందడితో స్నేహ గణేష్ మండలి వేడుకలు



బోథ్. సెప్టెంబర్ 23. (విజన్ ఆంధ్ర) బోథ్ మండల కేంద్రంలోని సిటిజన్ యుథ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన స్నేహ గణేష్ మండలి సభ్యులు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు మహిళామణుల కోసం ముగ్గుల కార్యక్రమాన్ని నిర్వహించగా, రెండవ రోజు కోలాటం, మూడవ రోజు కుంకుమార్చన కార్యక్రమాలను చేపట్టారు. 4వరోజు 108 నైవేద్యాలు,5వ రోజు భజన బృందాలచే ఆధ్యాత్మిక గీతాల ఆలాపన, 6వ రోజు విద్యార్థుల కోసం చిత్రలేఖనం, వ్యాసరచన, 7వరోజు అంత్యాక్షరి, 8వ రోజు ఇరుముడి సినిమా ప్రదర్శన 9వ రోజు నృత్య ప్రదర్శన, 10వ,రోజు పాటల పోటీ,11వ రోజు బహుమతులు ప్రదానోత్సవం,12వ,రోజు అన్నదానం,13వ,రోజు లడ్డు వేలం పాట, గణేష్ శోభయాత్ర పురవీధుల్లోనిర్వహించనున్నారు. స్నేహభావం, ప్రేమ,ఐక్యతను చాటుతాయని స్నేహ గణేష్ కమిటీ సభ్యులు తెలిపారు.

# గణేశుని విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బుధవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 3వ ఫేజ్ మరియు 4వ ఫేజ్లో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాలను దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మూసాపేట్ డివిజన్‌లోని ఆంజనేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. విఘ్నేశ్వర స్వామి ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.



గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి భగవద్గీత..

## ఆధ్యాత్మిక విలువల వ్యాప్తే లక్ష్యం

బోథ్. సెప్టెంబర్ 23. (విజన్ ఆంధ్ర) భగవద్గీత సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలనే ఉద్దేశంతో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని జైహింద్ గ్రూప్ సభ్యులు అన్నారు. ఇందులో భాగంగా బుధవారం సోనాల మండల కేంద్రానికి చెందిన చెట్లపెల్లి అనిల్‌కు భగవద్గీత గ్రంథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

భగవద్గీతలోని జ్ఞానం, ధర్మం, కర్తవ్యబోధ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు గీతా సందేశాన్ని చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటివరకు జై హింద్ గ్రూప్ ఆధ్వర్యంలో 1,600 భగవద్గీత గ్రంథాలు, 1,000 హనుమాన్ చాలీసా గ్రంథాలను వితరణ చేసినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా మంచి ఆలోచనలు, నైతిక విలువలు, ధార్మిక చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోస్కెట్టి శుద్ధోధన్, మునిగెల శ్రీధర్, పడిగేల నాగరాజు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

- కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు
- వినాయక నవరాత్రి వేడుకలకు ఆహ్వానం.. పలు సమస్యలపై వినతిపత్రాలు
- నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల పూజా కార్యక్రమాలు, నిమజ్జన వేడుకలకు హాజరుకావాల్సిందిగా కూన శ్రీశైలం గౌడ్‌ను ఆహ్వానించారు. అనంతరం స్థానికంగా నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, మౌలిక వసతులు, స్థానిక అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి తమ సమస్యలను వివరిస్తూ పలువురు ప్రతినిధులు వినతిపత్రాలు సమర్పించారు. సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అంశాలపై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తానని కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

జన్నారం, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) : ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది.జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం రోజున ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ దీపాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా పరీక్షలు చేసి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. దయాబెటిస్, అస్తమా బాధితులను ప్రత్యే కంగా గుర్తించినట్లు డాక్టర్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ కవిత, ఉపసర్పంచ్ జగన్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, వైద్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరం: సర్పంచ్ వెంకటేష్...

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 విజన్ ఆంధ్ర కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ--2026 నిబంధనలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, గృహ సంబంధిత ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా అందించాలని సూచించారు. తడి చెత్తతో ఇంటివద్దే కంపోస్టు తయారు చేసుకోవచ్చని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని సర్పంచ్ మడావి వెంకటేష్ కోరారు. పరిశుభ్రమైన గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, వార్డు సభ్యులు గుండవేణి రాజశేఖర్, సిడం శ్రీనివాస్, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.




## శ్రీ ఏకదంతాయ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం!

● గణనాథుని లడ్డూ కోసం పోటాపోటీ వేలం.. రూ.20,200కు కైవసం చేసుకున్న యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

●డప్పు వాయిద్యాలు, యువత నృత్యాలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర.. భక్తిశ్రద్ధలతో నిమజ్జనం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): షాపూర్‌నగర్ పరిధిలోని శ్రీ ఏకదంతాయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలతో సందడిగా సాగిన ఉత్సవాల్లో చివరి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుని మహా లడ్డూలను నిర్వాహకులు వేలం నిర్వహించారు. భక్తులు పోటాపోటీగా పాల్గొనడంతో వేలం ఉత్సాహభరితంగా సాగింది. మొత్తం మూడు లడ్డూలను వేలం వేయగా.. మొదటి లడ్డూ రూ.48,500, రెండో లడ్డూ రూ.42,000 ధర పలికాయి. మూడో లడ్డూను యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ రూ.20,200కు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ గణనాథుని లడ్డూ ప్రసాదం దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గణేశుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మండపం వద్ద ప్రత్యేక హారతులు నిర్వహించి గణనాథుని నిమజ్జన శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, యువత నృత్యాలు, 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో షాపూర్‌నగర్ పురవీధులు మార్మోగాయి. భక్తుల కోలాహలం నడుమ కొనసాగిన శోభాయాత్ర అనంతరం గణనాథుని ప్రతిమను సమీప జలాశయంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో శ్రీ ఏకదంతాయ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



## నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి..

### - బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను బీఆర్ఎస్ పార్టీ మహిళా కౌన్సిలర్లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. చెరువు పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టడంతోపాటు తాగునీరు, విద్యుత్ దీపాలు, పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. నిమజ్జన ప్రదేశం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులు నీటిలోకి వెళ్లకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని, పోలీసు, మున్సిపల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సేవలు అందేలా ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ విగ్రహాలు తరలించే మార్గాల్లో గుంతల రోడ్డు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు.



అనంతరం కౌన్సిలర్లు గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని చిన్న గణేష్ విగ్రహాన్ని పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు.

## మోక్షజ్ఞుడు విరాజిల్లుతున్న గ్రామం అబ్దుల్లాపూర్

### - భక్తులతో కిటకిటలాడుతున్న మోక్ష కర్ర వినాయక ఆలయం

### అబ్దుల్లాపూర్‌లో 40 ఏళ్లుగా కొనసాగుతున్న వినాయక ప్రతిష్ఠ ఆనవాయితీ

లోకేశ్వరం : సెప్టెంబర్ 21: విజన్ ఆంధ్ర : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన మోక్ష కర్ర వినాయకుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. మోక్ష కర్ర వినాయక ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. గత 40 సంవత్సరాలుగా అబ్దుల్లాపూర్ గ్రామంలో ఒకే వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, భాజాభజంత్రీల నడుమ నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత నాలుగు సంవత్సరాలుగా శ్రీకాళహస్తి సమీపంలోని మారుమూల గ్రామంలో ప్రత్యేకంగా కర్రతో తయారు చేయించిన మోక్ష వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.మోక్ష వినాయకుడిని దర్శించుకునేందుకు నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో అబ్దుల్లాపూర్‌కు తరలివస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే మోక్ష గణేశుడిగా భక్తుల్లో విశ్వాసం ఉండటంతో ఆలయానికి నిత్యం భక్తుల రద్దీ కనిపిస్తోంది. ముఖ్యంగా సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. తమ కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు.గత వినాయక చవితి నుంచి 11 రోజుల పాటు ప్రతిరోజూ ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు ముందుగానే తమ వంతు సహకారం అందిస్తూ, రెండు మూడు సంవత్సరాల ముందుగానే రోజులను బుక్ చేసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ, గణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, దర్శనం, అన్నదానం తదితర ఏర్పాట్లు చేస్తున్నారు.మోక్ష కర్ర వినాయకుడి దర్శనం కోసం భక్తులు ఆలయం వద్ద బారులు తీరుతున్నారు. స్థానికులు సైతం తమ బంధువులు, స్నేహితులకు మోక్ష గణేశుడి విశిష్టతను తెలియజేస్తూ ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. దీంతో ఉత్సవాల



సందర్భంగా అబ్దుల్లాపూర్ గ్రామం భక్తజన సందోహంతో సందడిగా మారుతోంది. మోక్ష గణేశుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయనే నమ్మకం భక్తుల్లో బలంగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా అబ్దుల్లాపూర్ గ్రామంలో మోక్షజ్ఞుడు విరాజిల్లుతున్నాడని వారు తెలిపారు.



## వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### -మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23,(విజన్ ఆంధ్ర ): ప్రజలందరిపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్ కోరారు. బుధవారం చిన్నంబాటిలోని 100 ఫీట్ల రోడ్ లో అంజనిపుత్ర ఎస్టేట్స్ గుర్రాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మాజీ మున్సిపల్ కమిషనర్ పూదరి ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ ప్రభాకర్ మాట్లాడుతూ అంజనీపుత్ర ఏస్టేట్స్ గత 12 సంవత్సరాలుగా వినాయకుడిని ఏర్పాటు చేస్తూ, నిత్య అన్నదానం నిర్వహించడం సంతోషకరమ్మన్నారు.అంజనీపుత్ర ఎస్టేట్స్ లోని వెంచర్లలో అందరికి అందుబాటులో అతితక్కువ ధరలకే ప్లాట్లు విక్రయిస్తూ,వారి బంగారుభవిష్యత్తు కు బాటలు వేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. అనంతరం పూదరి ప్రభాకర్ కు అంజనీపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుస్స తిరుపతి, రౌతు రవి, నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 విజన్ ఆంధ్ర : గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి పట్టణం, మండలంలోని నిమజ్జన ప్రాంతాలను సందర్శించి బారికేడింగ్, లైటింగ్, తాగునీరు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

వసతిగృహంలో సదుపాయాలపై అదనపు కలెక్టర్

అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, భోజన నాణ్యత, విద్యాబోధనను పరిశీలించారు.







# చిన్నారుల సంక్షేమంపై న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక దృష్టి!

**– వసతి, భోజనం, ఆరోగ్యం, విద్యా సౌకర్యాలపై సీనియర్ సివిల్ జడ్జి పరిశీలన**

**- చిన్నారులతో మమేకమై సమస్యలు, అవసరాలపై ఆరా**

**- నాణ్యమైన సంరక్షణతోపాటు అవసరమైన న్యాయ సహాయం అందించాలని సూచన**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా జడ్జి వి. బాలభాస్కర్‌రావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) జిల్లా సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక కాచివాని సింగారంలోని ప్రభుత్వ బాలసదన్ హోంను సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదన్‌లోని చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్నారులకు కల్పిస్తున్న వసతి, భోజనం, వైద్య సేవలు, విద్య, రక్షణ, ఇతర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. బాలసదన్‌లోని పిల్లలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసదన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. చిన్నారుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన అంశాలపై సిబ్బందితో చర్చించి తగిన సూచనలు చేశారు. పిల్లలకు నాణ్యమైన సంరక్షణ, మెరుగైన విద్య, ఆరోగ్య పరిరక్షణ అందించడంతోపాటు వారికి అవసరమైన న్యాయ సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల భద్రత, హక్కుల పరిరక్షణ విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు కె. నాగజ్యోతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ ఇంతియాజ్ రహీం, నారపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సౌమ్య, బాలసదన్ సూపరింటెండెంట్ శ్రీమతి భవాని, ఐజూఖు సిబ్బంది, బాలసదన్ హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బోసి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో చిన్నారి సహస్ర కూచిపూడి నృత్య ప్రదర్శన

తానూర్, సెప్టెంబర్ 23: విజన్ ఆంధ్ర : తానూర్: మండలంలోని బోసి గ్రామంలో గల శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన బొమ్మ కమిటీ మానస--హరీష్ గౌడ్ దంపతుల కుమార్తె, చిన్నారి బొమ్మకంటి సహస్ర తన కూచిపూడి నృత్య ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకుంది. ప్రస్తుతం మూడో తరగతి చదువుతున్న సహస్ర చిన్న వయసులోనే కూచిపూడి నృత్యంలో ప్రతిభను కనబరుస్తూ అంతర్జాతీయ స్థాయిలోనూ పలు ప్రదర్శనలు ఇచ్చింది. సింగపూర్, మలేషియా, బ్యాంకాక్, నేపాల్, శ్రీలంక తదితర దేశాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తన నృత్య ప్రతిభను ప్రదర్శించింది. బోసి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సహస్ర కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను, గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారి సహస్ర ప్రతిభను పలువురు అభినందించారు.



---

## టైగర్ జోన్ రద్దు చేయాలని గణేష్ మండపాల వద్ద సంతకాల సేకరణ

జన్నారం, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) : టైగర్ జోన్ రద్దు చేయాలని గణేష్ మండపాల వద్ద సా మాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూ మాచారి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెం దిన సామాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూమాచారి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్ర హం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారంతో 32వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన టైగర్ జోన్ రద్దు చేయాలని మండలంలోని గణేష్ మండపాల వద్ద ప్రజల నుండి సంతకాలను సేక రించారు. ఈ సందర్భంగా టైగర్ జోన్ తో ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్న విషయా న్ని గ్రహించి టైగర్ జోన్ ఎత్తి వేయాలని సంతకాలు చేశారు.



## టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభను జయప్రదం చేయండి

నారాయణఖేడ్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): ఈనెల 27వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలో జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పుట్టి సంజీవ్ కుమార్, యం.ఏ. ఖైసర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు, అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు తదితర అంశాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్ మిత్రులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు.





## కోయిల్ కొండలో ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

కోయిల్ కొండ: సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర )పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని, విద్యార్థులందరూ తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని ప్రధానోపాధ్యాయులు శివకుమార్ పిలుపునిచ్చారు.?పాఠశాల ఆవరణలో ఎస్.జి.ఎఫ్ (గా+ఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు బుధవారం రెండవ రోజుతో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ?అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ.. క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.
??ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు (గాజు) మొగులాలి, నాగరాజు, ప్రముఖ నాయకులు ఆనంద్, వై. పవన్ కుమార్ గౌడ్, అబుచౌస్, రాజు, యూనుస్ ఆలీలతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కిమ నాయక్ తండాలో ముగ్గురిపై పిచ్చి కుక్కలదాడి

లింగాపూర్ సెప్టెంబర్ 23(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని కిమ నాయక్ తండాలో పిచ్చి కుక్కలు బి భీభత్సవం సృష్టించాయి. ఈ పిచ్చి కుక్కల దాడి లో గుగ్లోత్ బలిరామ్,ఆత్రం భీమ్ రావు,టెకం భీము తో పాటు పశువుల పై కుక్కలు దాడి చేశాయి.గాయపడిన వారినిమెరుగైన వైద్యం కొరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.పిచ్చి కుక్కల భయంతో గ్రామస్తులు భయభ్రాం తులకు గురువుతున్నారు దీనికి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పసికందుల మృతి: తుడుం దెబ్బ

**➔రిమ్స్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**➔బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తుడుందెబ్బ నాయకులు**

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ రిమ్స్‌లో ఏసీ సంబంధిత ప్రమాదంలో ముగ్గురు పసికందులు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క చిత్రు డిమాండ్ చేశారు.

ఇంద్రవెల్లి మండలం గిన్నెరా గ్రామానికి చెందిన కుంరం సేకుబాయి దినేష్ దంపతుల బిడ్డ మృతి చెందినట్లు తెలిపారు. అ కుటుంబాన్ని పరామర్శించిన్న తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి చిత్రు, మండల అధ్యక్షులు మాడవి కోసేరావు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఘటన జరిగినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, ఆసుపత్రుల్లో విద్యుత్, ఏసీ, అగ్నిమాపక, అత్యవసర భద్రతా వ్యవస్థలను ముందస్తుగా తనిఖీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఉట్నూర్ ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బంది, అవసరమైన సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

రిమ్స్ ఘటనపై పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవ



కారణాలను వెల్లడించడంతో పాటు, మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని పుర్క చిత్రు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## లోతొర్రె గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీస్త్రీలకు శ్రీమంతం

జన్నారం, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) : లోతొర్రె గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీస్త్రీలకు ఘనంగా శ్రీమంతం చేశారు. పోషణ మాసం కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజున జన్నారం మండలం లోని లోతొర్రె గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గ్రామం లోని గర్భిణీస్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్ర మానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.వాణి హాజరై ఆమె మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడు పౌష్టికా హారం తోపాటు ఆరోగ్య జాగ్రత్తలు, అదనపు విశ్రాం తి, తీసుకోవాలని అలా తీసుకుంటేనే తల్లికి ,బిడ్డ కు శ్రేయస్కరం అని వివరించారు. ఆరోగ్యంగా ఉం డాలంటే పౌష్టికాహారం ఎంత ముఖ్యమో అదేవిధం



గా వ్యాయమం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరి శుభ్రత అంతే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు డు కు మార స్వామి, అంగన్వాడీ టీచర్లు కవిత, కమల, గర్భిణీ, బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొ న్నారు.

# ఆహార భద్రతపై కఠిన నిఘా !

- హాస్టళ్లు, పాఠశాలల్లో నెలకు రెండుసార్లు ఆకస్మిక తనిఖీలు
- అంగన్‌వాడీలు, ఆసుపత్రుల క్యాంటీన్లలో ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ
- నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసులు.. గడువు తర్వాత మళ్లీ తనిఖీలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 23 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో ఆహార భద్రతా నిబంధనలను పక్కాగా అమలు చేయాలని జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ (ఖూాజు) అధికారులను ఆదేశించింది. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పెంచాలని సూచించింది. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం (×ఖాజు)లో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ త్రైమాసిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత నియంత్రణ, ఆకస్మిక తనిఖీలు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులు విస్తృతంగా సమీక్షించారు. హాస్టళ్లు.. పాఠశాలలపై ప్రత్యేక



దృష్టి: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించేందుకు నెలకు కనీసం రెండు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతతో పాటు వంటశాలల పరిశుభ్రత, నిల్వ విధానాలను కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు. క్యాంటీన్లలోనూ నిఘా:
అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలల క్యాంటీన్లలో అందించే ఆహారంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, సరఫరాలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.
హోటళ్లకు నిబంధనల హెచ్చరిక:
హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత లోపాలు, పారిశుద్ధ్య నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలకు నోటీసులు, ఇంప్రూవ్‌మెంట్ లేదా షోకాజ్ నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువు అనంతరం తిరిగి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఆహార నాణ్యత లోపాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (ఐఐఉూ), జిల్లా విద్యాశాఖ అధికారి (ఐఱూ), పంచాయతీ అధికారి, జిల్లా ఆహార భద్రత నియమిత అధికారి (ఖీూ), ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఘటనలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి కల్వకుంట్ల కవిత పరామర్శ



ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 23, (విజన్ ఆంధ్ర) : ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామానికి చెందిన శేకుబాయి దినేష్ దంపతుల చిన్నారి తల్లి రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిను. ఆ కుటుంబ సభ్యులను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం గిన్నెర గ్రామస్తులతో సమావేశమైన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాథోడ్ బాపురావు మాజీ ఎమ్మెల్యే, ఖానాపూర్ ఇంచార్జ్ మేస్రం దయాకర్ పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటం!

- గండి మైసమ్మలో ఏఐటీయూసీలో చేరిన ఆటో డ్రైవర్లు
- ప్రభుత్వ హామీల అమలుకు ఉద్యమించాలి: ఉమా మహేష్
- కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని నాయకుల హామీ

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపునిచ్చారు. గండి మైసమ్మ చౌరస్తా నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తరలించే పలువురు ఆటో డ్రైవర్లు బుధవారం ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నాయకులు సభ్యత్వాలు అందజేసి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమా మహేష్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ శతాబ్ద కాలం క్రితమే ఏర్పడి, నేటికీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతోందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లో కార్మికులను సంఘటితం చేస్తూ పనిచేస్తున్న సంస్థగా ఏఐటీయూసీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆటో డ్రైవర్లు సంఘటితమై తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల సాధన కోసం ఆటో కార్మికులు ఐక్యంగా ఉద్యమిస్తే సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు అందిస్తాయని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఎదురయ్యే సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని



నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా నాయకుడు నర్సింహులు, సీపీఐ నాయకులు రాములు, బాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆటో డ్రైవర్లు ఖలీల్, అఖిల్, అహ్మద్, బాబర్, రాములు, నరసింహ తదితరులతో పాటు పలువురు ఏఐటీయూసీలో చేరారు.

# ఆరోగ్యం పై అవగాహన సదస్సు కల్పించిన పిజియోథెరఫి డాక్టర్ - రమేష్

లింగాపూర్, సెప్టెంబర్ 23(విజన్ ఆంధ్ర ): లింగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో(యం పి డి వో),సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పిజియోథెరఫీ డాక్టర్ రమేష్ ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆరోగ్యం పై ప్రతి ఒక మానవుని కి అవసరమైన జీవన విధానానికి ఫిజియో థేరఫీ ఎంతో కీలకమని ఫిజియో థట?రఫి పై తీసుకోవలసిన జాగ్రతలపై, మానవునికి ఎలాంటి వ్యాధులు సక్రమించినపుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గ్యాస్టిక్ కిళ్ల నొప్పులు వెను నొప్పులు మెడ మొక్కళ్ళ నొప్పులు మైగ్రేషన్ తదితర వ్యాధులపై నివారణ కొరకు అనుసరించాల్సిన వ్యాయామలఅంశాల పై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యం పి డి వో సుదీర్ రెడ్డి, వివిధ శాఖలా అధికారులు, వివిధ గ్రామపంచాయతీలా సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ టూరిజం క్లబ్ పోటీలు

### డ్యాన్స్‌లో కేజీబీవీ , డ్రాయింగ్‌లో లక్ష్మీనారాయణ ప్రథమ స్థానం

కొల్లాపూర్ సెప్టెంబర్ 23 :(విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ మండలంలోని ఆర్ ఐ డి ఉన్నత పాఠశాలలో టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్యాన్స్, డ్రాయింగ్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. మండల విద్యాధికారి (ఎంఈఓ) పి. ఇమ్మానుయేల్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. డ్యాన్స్ కాంపిటీషన్‌లో కేజీబీవి కొల్లాపూర్ విద్యార్థినులు మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో జడ్.పి.హెచ్.ఎస్ (జిఎం)

పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కే. లక్ష్మీనారాయణ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ఈ విద్యార్థులు రేపు జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

?ఈ కార్యక్రమానికి గెజిటెడ్ హెడ్ మాస్టర్లు వనజ మేడం, వాణి మేడం, కరుణ మేడం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగా.. డ్రాయింగ్ విభాగంలో డ్రాయింగ్ టీచర్లు జి. సుధాకర్ సింగ్, బి. అరుణ జ్యోతి జడ్జీలుగా వ్యవహరించారు. అలాగే ఈ పోటీల నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు కుసుమలత ,అరుణ, నాగయ్య , మమత, సహాయకారులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# గిరిజన గురుకులాల్లో ఇంటర్ సీట్లకు నేరుగా ప్రవేశాలు !

- 2026--27 విద్యా సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి అవకాశం
- సెప్టెంబర్ 24, 25, 26 తేదీల్లో నేరుగా దరఖాస్తుకు అవకాశం
- 10వ తరగతి ఉత్తీర్ణ బాలురు, బాలికలు ప్రిన్సిపాళ్లను సంప్రదించాలి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర): గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి అధికారులు నేరుగా ప్రవేశాల అవకాశం కల్పించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను ఈ ప్రక్రియ ద్వారా భర్తీ చేయనున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ కె. నాగార్జునరావు తెలిపారు.

**మూడు రోజులే అవకాశం..**

10వ తరగతి ఉత్తీర్ణులైన బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. సెప్టెంబర్ 24, 25, 26 తేదీల్లో సంబంధిత గిరిజన గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను నేరుగా సంప్రదించి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న ఖాళీలను, గ్రూపుల వారీగా సీట్ల లభ్యతను బట్టి ప్రవేశాలు కల్పించనున్నారు.

ఖాళీల వివరాలు ముందే తెలుసుకోవాలి..

విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాల, గ్రూపులో సీట్లు ఖాళీగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ముందుగా సంబంధిత కళాశాల




ప్రిన్సిపాల్‌ను సంప్రదించి తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ప్రవేశ సమయంలో అవసరమైన విద్యార్హత, ఇతర ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

ఈ కళాశాలల్లో ఖాళీ సీట్లు..

రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం, కొత్తూరు, కొందుర్గ.

వికారాబాద్ జిల్లా: కుల్కచర్ల, కొడంగల్, తాండూర్.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా: జంగంపేట్.

సంగారెడ్డి జిల్లా: జిన్నారం, నారాయణఖేడ్, కంది, ఓల్డ్ హైదరాబాద్, మునిపాల్--కంగ్టి, కల్హేర్--సిర్గాపూర్.

ఖాళీ సీట్ల వివరాలను సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించి తెలుసుకుని, నిర్ణీత మూడు రోజుల్లో ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు విద్యార్థులకు సూచించారు.

# కాంగ్రెస్ కమిటీ బలోపేతంకి కృషి చెయ్యాలి

- బోథ్ మండల కన్వీనర్ మెరుగు భోజన్న
- గ్రామ, బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి
- 21 మందితో గ్రామ కమిటీ ఏర్పాటు చేయాలి

ఆదిలాబాద్ డెస్క్ (బోథ్) ,సెప్టెంబర్ 22 విజన్ ఆంధ్ర: పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే సంఘటన్ శ్రీజన్ అభియాన్లో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీలు, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో బూత్ కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేయాలని బోథ్ మండల అధ్యక్షులు మెరుగు భోజన్న సూచించారు అలాగే త్వరగా త్వరగా గ్రామా కమిటీ లు ఏర్పాటు చేయాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు జనం లోకి తీసుకొని పోవాలి అని మరో 10 సం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది మరియు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా కుచులాపూర్ గ్రామ అధ్యక్షులు బీర్లగొంది భోజన్న, సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అరుణ్ కుమార్ కు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు కోసం అవసరమైన ప్రొఫార్మాను బోథ్ మండల అధ్యక్షులు మేరుగు భోజన్న, పూజా రాష్ట్ర రాజ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్ అందజేశారు ఈ కార్యక్రమంలో బోథ్ మండల అధికార ప్రతినిధి అలపాటి అచ్యుత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబూద్, రహీంద్దీన్, అలీం పాల్గొన్నారు

# కన్వీనర్ స్థాయి నుండి జిల్లా ఇంచార్జికి ఎదిగిన మహేందర్

-పార్టీ ని నమ్ముకున్న కార్యకర్త కి సముచిత స్థానం
-అంచెలు అంచెలుగా ఎదుగుతున్న కూర్మె మహేందర్
-కన్వీనర్ గా ఎంపీటీసీ గా ప్రస్థానం
-కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గా బాధ్యత
-నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ కమిటీ ఇంచార్జి గా నియామకం



ఎస్సి సెల్ నిర్మల్ జిల్లా ఇంచార్జిగా టిపిసిసి రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్ నియామకం

ఆదిలాబాద్ డెస్క్ , సెప్టెంబర్ 22 విజన్ ఆంధ్ర : పార్టీకి కష్టపడి పని చేస్తే సముచిత స్థానం ఉంటుంది అని కూర్మే మహేందర్ నిరూపించారు చిన్న స్థాయి కార్యకర్త గా బోథ్ కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ కి నమ్మిన బంటు గా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు సేవ చేస్తూ అందరి మన్నలు పొంది పార్టీ లో దూసుకుని పోతున్నారు కుర్మే మహేందర్ కాంగ్రెస్ పార్టీ లో తమ కుటుంబ మొత్తం కష్టపడుతున్నారు కార్యకర్త స్థాయి నుండి వచ్చిన మహేందర్ తన పార్టీ కి సేవలు అందించినందుకు బోథ్ మండల కన్వీనర్గా చురుకుగా పని చేశారు కష్టం చూసి ఎంపీటీసీ బి ఫామ్తో ఎంపీటీసీగా గెలిచారు అనంతరం తన భార్య అన్నపూర్ణ ని కాంగ్రెస్ బలంతో సర్పంచ్గా గెలుపు పొందారు అలాగే ఇటీవలే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉప అధ్యక్షుడుగా నియామకం జరిగింది అంటే కాకుండా సోమవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆయా జిల్లాలకు ఎస్సీ కమిటీ లు ఏర్పాటు చెయ్యాలి అని ప్రతి జిల్లాకి ఇంచార్జిలు నియమించారు అందులో భాగంగా కూర్మె మహేందర్ కి నిర్మల్ జిల్లాకి ఇంచార్జి గా నియమించారు ఇంత పెద్ద పదవిని ఇచ్చినపుడు మంచి గుర్తింపు తెస్తా అని మహేందర్ విజన్ ఆంధ్రతో తెలిపారు కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుంది అని తెలిపారు.

# బౌరంపేట్‌లో ఘనంగా గణనాథుడి వీడ్కోలు!

➔ భక్తిశ్రద్ధల నడుమ గణేశుడి నిమజ్జనోత్సవం.. పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
➔ గణనాథుడిపై పూలవర్షం.. భారీగా తరలివచ్చిన భక్తులు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23, (విజన్ ఆంధ్ర): వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడికి బౌరంపేట్‌లో ఘనంగా వీడ్కోలు పలికారు. దుండిగల్-గండిమైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ బొడ్రాయి వద్ద హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశుడి వీడ్కోలు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి వీడ్కోలు పలికారు. అనంతరం గణేశుడి నిమజ్జన ఊరేగింపు భక్తుల సందడితో కొనసాగింది. గణనాథుడి ఊరేగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి జైజైకారాలు పలికారు. పూలవర్షం కురిపిస్తూ భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలికారు. దీంతో బౌరంపేట్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరుగారి ధర్మారెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, బౌరంపేట్ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసంతో పోషకాహారంపై అవగాహన

## జీడికల్-x అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



లింగాల గణపురం సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని జీడికల్ పోషణ మాసం సందర్భంగా జీడికల్--x అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్వైజర్ హంసమ్మ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం మరియు శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొండబోయిన మమత, వార్డు సభ్యులు, హెచ్.ఎం., ఏఎన్ఎం శోభారాణి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఖ. మంజుల, చీ. లావణ్య, చీ. అనిత, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతకు యాజమాన్యం చొరవ చూపాలి

- బోథ్ మండలంలోని అన్ని పాఠశాలల్లో భద్రతా
- ప్రమాణాలపై అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టాలి
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి
- అలపాటి అచ్యుతానంద రెడ్డి

ఆదిలాబాద్ డెస్క్ (బోథ్) సెప్టెంబర్ 22 విజన్ ఆంధ్ర : బోథ్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని బోథ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అలపాటి అచ్యుతానంద రెడ్డి తెలిపారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

చిన్నపిల్లలను బెదిరించడం, అవమానించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని అన్నారు. ముఖ్యంగా ప్రాథమిక తరగతుల పిల్లలను ప్రేమతో, ఓర్పుతో బోధిస్తూ, వారి ఆత్మవిశ్వాసం, మానసిక వికాసానికి అనుకూలమైన వాతావరణాన్ని పాఠశాలలు కల్పించాలని ఒక ఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందించకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బోథ్ మండలంలోని ప్రతి పాఠశాలలో శాశ్వతమైన పిల్లల భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు పిల్లలపై శారీరక శిక్షలు, బెదిరింపులు, అవమానకర ప్రవర్తనను పూర్తిగా అరికట్టి, ప్రతి పాఠశాలలో "చైల్డ్ సేఫ్టీ కమిటీ, ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలి. క్రమం తప్పకుండా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్" నిర్వహిస్తూ పిల్లల చదువు, భద్రత, మానసిక స్థితిపై చర్చించాలి. ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలు, అవసరమైన వెరిఫికేషన్‌ను పర్యవేక్షించడంతో పాటు, జజుఎ, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలాల భద్రతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాల అమలును పర్యవేక్షించడంతో పాటు, పిల్లల మానసిక ఆరోగ్యం మరియు కౌన్సిలింగ్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి పిల్లలను పాఠశాలకు పంపినంత మాత్రాన తల్లిదండ్రుల బాధ్యత పూర్తికాదని, వారు సురక్షితంగా, సంతోషంగా, గౌరవంగా చదువుతున్నారా అనే విషయాన్ని తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు



# లోలెవల్ కల్వర్టుపై పట్టని నాయకులు, అధికారులు

**- ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలు**

**-పట్టించుకునే నాథుడే లేడంటూ తుడుందెబ్బ ఆగ్రహం**

నార్నూర్: గాదిగూడ--నార్నూర్ మధ్య ప్రయాణించే వాహనదారులకు మండలంలోని ఖడ్కి కొలాంగూడ వద్ద ఉన్న లోలెవల్ కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టుపై నుంచి ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నా రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావ్ మండిపడ్డారు.వర్షాలు కురిసిన సమయంలో కల్వర్టుపై నీరు ప్రవహించడంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందన్నారు. నిత్యం గాదిగూడ, నార్నూర్ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కల్వర్టుకు రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని దాదిరావ్ కోరారు.

# సంపత్--ఘనతల శ్రీమంతం వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

విశిష్ట అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన సర్పంచ్

లింగాల గణపురం సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని జీడికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ కొయ్యడ రామలింగ కుమారుడు సంపత్--ఘనతల శ్రీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ విశిష్ట అతిథిగా హాజరై సంపత్--ఘనతలకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్ గౌడ్, ఎఎంసి చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, మాజీ వీఎంజ గుర్రం యాదగిరి, వార్డు మెంబర్ కత్తి శ్రీవాణి, బత్తిని వేణు గౌడ్,



గౌడ్ సంఘం అధ్యక్షులు అంబాల యాదగిరి గౌడ్, బెల్లంకొండ సోమనాదం, నాయకులు కొయ్యడ రామచంద్ర గౌడ్, జెగ్గం ఆనంద్, కుర్రెముల రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, మారబోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రప్రస్థ కాలనీలో ఇంద్రప్రస్థ వెల్ఫేర్ బప్పా పరివార్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవం

## రూ. 1.80,500 లకు గణేశ్ లడ్డూ ప్రసాదం వేలం

హైదరాబాద్: సెప్టెంబర్ 23; నగరంలో గణేశ్ నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇంద్రప్రస్థ కాలనీ లో

ఇంద్రప్రస్థ వెల్ఫేర్ బప్పా పరివార్ సమితి హిమాకాంత్ ప్రీతి దేవి రెడ్డి ఓం దేవి రెడ్డి ఆధ్వర్యంలో

ఏర్పాటు చేసిన గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు.

కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ లడ్డూ ప్రసాదాన్ని రూ. 1,80,500లకు నరసింహారావు తన కుమార్తె బిల్వ శ్రీ పేరుతో వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ..వినాయకుని లడ్డూను నా కూతురు బిల్వ శ్రీ పేరు మీద రూ. 1,80,500లకు దక్కించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతోనే ఈ లడ్డూ నా చేతికి వచ్చిందని భావిస్తున్నాను. ఈ లడ్డూ ప్రసాదాన్ని మా కుటుంబానికి వినాయకుడి అనుగ్రహంగా స్వీకరిస్తున్నాను. గణపతి బప్పా ఆశీస్సులతో మా కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ



కార్యక్రమానికి బాగ్ అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిమజ్జనానికి ముందు కాలనీవాసులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది కాలనీవాసులు, భక్తుల సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. కాలనీవాసుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడిని నిమజ్జనం చేశారు.

# సంప్రదాయ వస్త్ర సోయగం.. ఇండియన్ సిల్క్ గ్యాలరీ

**14 రాష్ట్రాల హస్తకళాకారుల అత్యద్భుత డిజైన్లకు వేదిక**

**ఈ నెల 24 నుంచి 28 సెప్టెంబర్ వ తేదీ వరకు అందుబాటులో**

**-జిల్లా వస్త్ర ప్రియులు ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలి**

హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( విజన్ ఆంధ్ర ) భారతీయ వస్త్ర సంప్రదాయం, కళాత్మకతకు ప్రతీకగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిలుస్తుందని.. 14 రాష్ట్రాల హస్తకళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుతమైన డిజైన్లకు ఇది సరైన వేదిక అని గుండు సుధారాణి కూడా చైర్మన్ అన్నారు. అలకనంద కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటుచేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పోను గురువారం గుండు సుధారాణి కూడా చైర్మన్ ప్రారంభించనున్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ చేనేత, పట్టు వస్త్ర సంపదకు పుట్టినిల్లుగా నిలిచిందని.. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన కాటన్, పట్టు వస్త్ర సంప్రదాల విశిష్టత ఉండటం భారతీయ నేత కళాకారుల అపూర్వ నైపుణ్యానికి, మన సంస్కృతి వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి చీర వెనుక నేతన్నల శ్రమ, కళాత్మకత, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం దాగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉప్పాడ, ధర్మవరం పట్టు చీరలు, తమిళనాడులోని కాంచీపురం పట్టు, కర్ణాటకలోని మైసూర్ సిల్క్, తెలంగాణలోని గద్వాల్, పోచంపల్లి ఇక్కత్, పశ్చిమ బెంగాల్‌లోని బాలుచరి, తాంతి సిల్క్, ఒడిశాలోని సంభల్పురి ఇక్కత్, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి బెనారసీ సిల్క్ వంటి దేశంలోని ప్రసిద్ధ చేనేత, పట్టు వస్త్రాలు భారతీయ నేత కళా వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. ఈ అరుదైన, నాణ్యమైన వస్త్రాలను ఒకే వేదికపై నగరవాసులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధృవీకరించిన సిల్క్ మార్క్ కలిగిన ఉత్పత్తులను మాత్రమే ప్రదర్శనలో విక్రయించడం




ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఈ నెల 24వ తేదీ నుంచి 28వ సెప్టెంబర్ తేదీ వరకు 5 రోజుల పాటు అలరిస్తుందని ఎక్స్‌పో నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. చందేరి, మహేశ్వరి, కోట, రాజ్‌కోట్ పటోలా.. ఇలా వివిధ ప్రాంతాల ప్రత్యేక డిజైన్ల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ప్రజలకు అందుబాటులో ఉంటుందని, కుటుంబ సమేతంగా వచ్చి భారతీయ చేనేత, పట్టు వస్త్రాల వైవిధ్యాన్ని వీక్షించి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలకు అనువైన పట్టు చీరలు, చేనేత వస్త్రాలు, డ్రెస్సు మెటీరియల్స్, తదితర ఉత్పత్తులు విస్తృతంగా ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అన్ని వస్త్రాలను నేరుగా నేత కళాకారులు, సహకార సంఘాలు, ప్రామాణిక తయారీదారులే ప్రదర్శిస్తుండటం వల్ల నాణ్యతతో పాటు సరసమైన ధరల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వినియోగదారులు స్వచ్ఛమైన పట్టు వస్త్రాలను నమ్మకంగా కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల వినతి..

**- ఏళ్లుగా జర్నలిజం వృత్తినే నమ్ముకుని ప్రజల తరఫున పనిచేస్తున్నాం.**

**- టిజిఐఐసి చైర్మన్, తహసీల్దార్, ఆత్మ కమిటీ చైర్మన్‌కు కొండాపూర్ మీడియా మిత్రుల విజ్ఞప్తి..**

కొండాపూర్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 23 : కొండాపూర్ మండలంలో సుదీర్ఘకాలంగా జర్నలిస్టులుగా సేవలందిస్తున్న అర్హులైన మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ టి జి ఐ ఐ సి చైర్మన్, నిర్మల జగ్గారెడ్డి,తహసీల్దార్ అశోక్,ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు,కు కొండాపూర్ మండల మీడియా మిత్రులు వినతిపత్రం



అందజేశారు.

ఈ సందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ..

గత పదేళ్లుగా ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ తమ వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గతంలో కొండాపూర్ మండలానికి చెందిన కొందరు మీడియా మిత్రులకు తోగర్పల్లి శివారులో ఇళ్ల స్థలాలు కేటాయించిన నేపథ్యంలో, అదే విధంగా ప్రస్తుతం అర్హత కలిగిన జర్నలిస్టులకు కూడా తోగర్పల్లి గ్రామంలో స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఏళ్లుగా జర్నలిజం వృత్తినే నమ్ముకుని ప్రజల తరఫున పనిచేస్తున్నాం.. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం అందేలా అధికారులు చొరవ చూపాలి" అని వారు కోరారు.తమ విజ్ఞప్తిని అధికారులు సానుకూలంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు తోగర్పల్లిలో శివారులో ఇళ్ల స్థలాలు కేటాయించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తమ సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని మీడియా మిత్రులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ర సూర్య రిపోర్టర్ రాజు, ప్రజావాణి రిపోర్టర్ అనంతయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి, విజన్ ఆంధ్ర రిపోర్టర్ శేఖర్, నవతెలంగాణ రిపోర్టర్ అనిల్, జ్ఞాన తెలంగాణ రిపోర్టర్ శ్యామ్ ప్రసాద్, జనం సాక్షి రిపోర్టర్ బాలయ్య, మనం రిపోర్టర్ నర్సింలు, ఉన్నారు.

## మహిళా సంఘానికి నూతన కార్యవర్గం

నార్నూర్: మండలంలోని మన్కపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మహాలక్ష్మి మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక సర్పంచ్ తొడసం రేణుక నాగోరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షురాలిగా జుగ్నక్ కలావతి, కార్యదర్శిగా మెస్రం అరుణ, కోశాధికారిగా జుగ్నక్ జుగుదేవిని ఎన్నుకున్నారు.మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి సభ్యుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీ రాథోడ్ అరుణ,మాజీ ఎంపీపీ మెస్రం రూపదేవ్ పటేల్,వీవోఏ గేడం మోహన్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## అంకాపూర్‌లో కట్టె గణపతికి పూజలు నిర్వహించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ సెప్టెంబర్23:( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకాపూర్ గ్రామంలో లచ్చ గౌడ్ మరియు వీడీసీ ఫంక్షన్ హాల్‌లో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కట్టె గణపతి విగ్రహానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీస్., నేడు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం నిర్వాహకులతో మాట్లాడి గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రతకు పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతోందని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ తెలిపారు. గణేష్ ఉత్సవాలు సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ మరియు బుర్రన్న రాజన్న రమణారెడ్డి హిందూ సేవా సమితి సభ్యులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత గణేష్ నిమజ్జన శోభాయాత్రకై పోలీసుల మార్గదర్శకాలు:

## బాలానగర్ ఏసీపీ,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఈ నెల 25వ తేదీన జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా భక్తులు, మండప నిర్వాహకులు పలు ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముగిసేందుకు.. భద్రత, పౌర సదుపాయాల పర్యవేక్షణ కోసం సైబరాబాద్ పోలీస్ సుమారు 200 మందిపైగా పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. సైబరాబాద్ పోలీస్, సిఎంసీ, హైడ్రా, టిజిఎస్పీడీసీఎల్, జలమండలి సమన్వయంతో చేపట్టిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేందుకు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ దృష్ట్యా నిర్వాహకులకు పోలీసుల ముఖ్యమైన, కీలక మార్గదర్శకాలు చేశారు. గణేష్ మండపాల వద్ద నిర్వహించే అన్నదానాలు, లడ్డూ వేలం, ఇతర కార్యక్రమాలను వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలి. ఉదయం 10' గంటల నుంచి మధ్యాహ్నం 12' గంటల మధ్యలోనే శోభాయాత్రను ప్రారంభించి, ఆలస్యం చేయకుండా అధికారులు నిర్దేశించిన నిమజ్జన



ప్రదేశానికి చేరుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల తరలింపు మార్గంలో విద్యుత్ వైర్లు, చెట్ల కొమ్మలు లేదా ఇతర అడ్డంకులు ఉంటే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో హైకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డీజేల వినియోగం పూర్తిగా నిషేధం. ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. గణేష్ విగ్రహాలను తరలించే వాహనాల కండిషన్‌ను, వాహన ఫిట్‌నెస్ ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే వాహనాలు నడిపేందుకు అనుమతించాలన్నారు. ప్రతి గణేష్ విగ్రహం వెంట బాధ్యత కలిగిన నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని. రహదారులపై అనవసరంగా వాహనాలు నిలిపివేయకుండా, సాధారణ ప్రజలకు, ఇతర వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజల భద్రత కోసం, విస్తృతమైన అత్యవసర ప్రతిస్పందన చర్యలు చేపట్టబడ్డాయని. నీటిలో నిమజ్జన ప్రక్రియను సురక్షితంగా నిర్వహించడానికి, సైబరాబాద్ పోలీస్, హైడ్రా అన్ని ప్రధాన సరస్సుల వద్ద ప్రత్యేక నైపుణ్యం గల ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో క్రేన్ కింద ఎవరూ నిలబడటం చేయకూడదు, చెరువులు లేదా ట్యాంక్‌లలోకి ఎవరూ నేరుగా దిగకూడదని సూచించారు. పూజా సామగ్రి, పూలను నీటిలోకి వెళ్లి వేయకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్త వహించాలన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రదేశంలో ఉండే పోలీసుల సూచనలను కచ్చితంగా పాటించాలని. 25న పెద్ద సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ మత సామరస్యానికి ప్రతీకగా, శాంతియుత వాతావరణంలో, బాధ్యతాయుతంగా వ్యవహరించి, పోలీస్ శాఖకు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియంకు రూ.10 కోట్లు మంజూరు:మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 23 : జోగిపేట ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ. 10 కోట్లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు జోగిపేటకు మరో కీలకమైన అభివృద్ధి ప్రాజెక్ట్ ఇది అని కొనియాడారు. క్రీడలను ప్రోత్సహించేందుకు మంత్రి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. యువతను క్రీడారంగం వైపు మళ్లించేందుకు ఈక్రీడా కాంప్లెక్స్ నిధులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. జోగిపేటలోని యువతను రానున్న రోజుల్లో అత్యున్నతమైన స్థానంలో రాణించేలా ప్రోత్సహించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మంత్రి జోగిపేట అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. గత పది సంవత్సరాలుగా క్రీడలను ప్రోత్సహించలేదని గుర్తు చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా కృషితో క్రీడ కారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. జోగిపేట ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియం రానున్న యువతరానికి ఎంతో దోహదం చేస్తాయని ఈసందర్భంగా పేర్కొన్నారు. జోగిపేటను అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లే విధంగా కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా కు అందోల్ జోగిపేట పట్టణ ప్రజల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.



# స్వర్ణగిరి ఆలయ నమూనాలో గణనాథుడి ప్రతిష్ఠాపన

హైదరాబాద్: సెప్టెంబర్ 23; కుషాయిగూడ కందారి సంతోష్, సుప్రియ దంపతులు తమ నివాసంలో స్వర్ణగిరి ఆలయాన్ని పోలిన ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలను చాటుకుంటున్నారు.

ప్రతి సంవత్సరం గణనాథుడిని విభిన్న రీతిలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని కందారి సంతోష్, సుప్రియ తెలిపారు. ఈ ఏడాది స్వర్ణగిరి ఆలయ నమూనాను ప్రతిబింబించేలా ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి, అందులో విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించి నవరాత్రుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ పూజా కార్యక్రమాల్లో కందారి ప్రమీల, సల్వేరు చక్రధర్, కందారి ధృతి, కందారి పునిత్, రేణుక, వెంకటలక్ష్మి, ప్రగతి, ధన, రుక్మిణి, పార్వతి, రజిత తదితరులు పాల్గొన్నారు .కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు.

## శివార్ భూమిని గ్రామ నక్ష లోకి మార్చి హద్దులు చూపాలి

## - అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 23:- వెంకటాపూర్ గ్రామంలో గల సర్వే నెం 41,85,88,100 లలో గల భూమి, సర్వే నంబర్ ను గ్రామ రికార్డులను నుంచి తొలగించి ఎర్రవెల్లి గ్రామ రికార్డు, నక్ష లోకి మార్చారని శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు అన్నారు. బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... శివార్ వెంకటాపూర్ పరిధిలో సర్వే నెంబర్లు 41, 85, 88, 100 వ్యవసాయం చేసుకుంటున్నట్లు తెలిపారు. 2015-16 వరకు గ్రామ రికార్డుల్లో సదరు సర్వే నెంబర్లు ఉండే వని తెలిపారు. 2016-17 నుంచి శివార్ వెంకటాపూర్ గ్రామ రికార్డ్ నుంచి తొలగించి సదరు సర్వే నెంబర్లను ఎర్రవెల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నెంబర్ లో కలిపారని ఆరోపించారు. శివార్ వెంకటాపూర్ గ్రామ రికార్డునకు నక్షా పటం నకు సర్వే నెం 41,85,88,100 మార్చి సరిహద్దులను చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు యాదగిరి, విఠల్, పోచయ్య, కర్ణాకర్, రాములు, జహంగీర్, పర్వతాలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




# నిరాశ్రయులకు ఆపన్నహస్తం

- క్వింటా బియ్యం అందజేత
- అమ్మానాన్న జ్ఞానమందిరం ఫౌండేషన్ సహకారంతో ?5,500 ఆర్థిక సాయంతో
- బాధిత కుటుంబానికి నిత్యవసరాలు అందజేసిన యువకుడు సులిగిరి తరుణ్





?పెంట్లవెల్లి, సెప్టెంబర్ 23 (విజన్ ఆంధ్ర) : ?నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామానికి చెందిన అరబ్ గౌస్ మియా, రెహానా దంపతులు ఉపాధి కోసం హైదరాబాద్ కు వెళ్లారు. ఇటీవల స్వగ్రామానికి తిరిగి వచ్చిన వారికి ఉండటానికి సరైన నివాసం నీడ లేకపోవడంతో, గ్రామ బస్టాండ్ ఆవరణలోని చెట్ల కింద ప్లాస్టిక్ కవర్లతో తాత్కాలిక గూడు ఏర్పాటు చేసుకుని దుర్భర జీవితం గడుపుతున్నారు.?వారి దీనస్థితిని గమనించిన స్థానిక యువకుడు సులిగిరి తరుణ్, ఈ విషయాన్ని 'అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్' దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ ఇరుగజీవ తిరుపతయ్య వంశరాజ్.. ?5,500 విలువైన క్వింటా సన్న బియ్యాన్ని అందించేందుకు ముందుకొచ్చారు.?బుధవారం గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో ఆ బియ్యాన్ని బాధిత కుటుంబానికి తరుణ్ అందజేశారు. ఈ సందర్భంగా తరుణ్ మాట్లాడుతూ.. "రోడ్డు పక్కన నివాసముంటున్న ఈ కుటుంబానికి విషసర్పాలు, దోమల బెడదతో పాటు వర్షాల వల్ల ప్రాణాపాయం పొంచి ఉంది. అధికారులు, గ్రామ పాలక వర్గం వెంటనే స్పందించి వారికి సురక్షితమైన ప్రాంతంలో పునరావాసం కల్పించాలి" అని కోరారు.?ఆపదలో ఆదుకున్న ఫౌండేషన్ నిర్వాహకులకు బాధిత కుటుంబంతో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నకృష్ణయ్య, గోపాల్, యువకులు మంజునాథ్, పవన్, తేజ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో సీఎం సమీక్ష

థర్మల్ కేంద్రం నిర్మించారని, దానికి బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై పడే అదనపు భారం ఎంత అని అధికారులను ప్రశ్నించిన సీఎం, డిప్యూటీ సీఎం. నాడు రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్ పై కాకుండా దూరంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని తెలిపిన అధికారులు . యాదాద్రికి బొగ్గు సరఫరాతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపిన అధికారులు

సింగరేణి నుంచి జీ 9 బొగ్గు కు ఉన్న అవకాశాలపై ఆరా తీసిన సీఎం, డిప్యూటీ సీఎం . గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని తేల్చిచెప్పిన అధికారులు

సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని తెలిపిన అధికారులు

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సూచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# గ్రామ నక్ష లోకి మార్చి హద్దులు చూపాలి




## - అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 23:- వెంకటాపూర్ గ్రామంలో గల సర్వే నెం 41,85,88,100 లలో గల భూమి, సర్వే నంబర్ ను గ్రామ రికార్డులను నుంచి తొలగించి ఎర్రవెల్లి గ్రామ రికార్డు, నక్ష లోకి మార్చారని శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు అన్నారు. బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శివార్ వెంకటాపూర్ పరిధిలో సర్వే నెంబర్లు 41, 85, 88, 100 వ్యవసాయం చేసుకుంటున్నట్లు తెలిపారు. 2015-16 వరకు గ్రామ రికార్డుల్లో సదరు సర్వే నెంబర్లు ఉండే వని తెలిపారు. 2016-17 నుంచి శివార్ వెంకటాపూర్ గ్రామ రికార్డ్ నుంచి తొలగించి సదరు సర్వే నెంబర్లను ఎర్రవెల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నెంబర్ లో కలిపారని ఆరోపించారు. శివార్ వెంకటాపూర్ గ్రామ రికార్డునకు నక్షా పటం నకు సర్వే నెం 41,85,88,100 మార్చి సరిహద్దులను చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు యాదగిరి, విఠల్, పోచయ్య, కర్ణాకర్, రాములు, జహంగీర్, పర్వతాలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంకాపూర్‌లో కట్టె గణపతికి పూజలు నిర్వహించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ సెప్టెంబర్23:( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకాపూర్ గ్రామంలో లచ్చ గౌడ్ మరియు వీడీసీ ఫంక్షన్ హాల్‌లో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కట్టె గణపతి విగ్రహానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., నేడు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రతకు పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతోందని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ తెలిపారు. గణేష్ ఉత్సవాలు సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ మరియు బుర్రన్న రాజన్న రమణారెడ్డి హిందూ సేవా సమితి సభ్యులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఓం గణేష్ మండలి యందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పోలీస్ కమిషనర్

నిజామాబాద్ సెప్టెంబర్23:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో బుధవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల " శ్రీ ఓం గణేష్ మండలి" వద్ద నేడు మధ్యాహ్నం సమయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిలుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. మరియు అదనపు కలెక్టర్ శ్రీ భుజంగా రావ్ పాల్గోన్నారు.
మొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్ మరియు అదనపు కలెక్టర్ గార్లు కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గోని వచ్చినటు వంటి వారికి స్వయంగా భోజనం వడ్డించడం జరిగింది. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహా సొసైటీ , గ్రేస్ ఆర్గనైజషన్ విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు హజరు కావడం జరిగింది.
ఈ కార్యమ్రం లో అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్ , శ్రీ అభిగ్యాన్ మాలవియా (ఆర్మూర్ సబ్ కలెక్టర్ ), శ్రీ సురేష్ (అసిస్టెంట్ కలెక్టర్ ), శ్రీ సందీప్ , (ప్రోబ్షనరీ డిప్యూటీ కలెక్టర్ ) , శ్రీ టి. పరమేశ్వర్ ( జిల్లా ఫైర్ ఆఫీసర్ ) , శ్రీమతి రాజశ్రీ (ఐవీ ఓ ఎూ) శ్రీకాంత్ రెడ్డి ( జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ ), నిజామాబాద్ టౌన్ ఏసిపి శ్రీ ప్రకాష్ , ఎ.ఆర్ ఎ.సి.పి కృష్ణ , సి టి సి ఎ.సి.పి రాజశేఖర్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సి. ఐ లు , ఎస్. ఐ లు , రిజర్వు ఇన్స్పెక్టర్లు లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గోనడం జరిగింది.



# కొల్లాపూర్ టూరిజం క్లబ్ పోటీలు

## డ్యాన్స్‌లో కేజీబీవీ, డ్రాయింగ్‌లో లక్ష్మీనారాయణ ప్రథమ స్థానం

కొల్లాపూర్ సెప్టెంబర్ 23 :(విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ మండలంలోని ఆర్ ఐ డి ఉన్నత పాఠశాలలో టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్యాన్స్, డ్రాయింగ్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. మండల విద్యాధికారి (ఎంఈఓ) పి. ఇమ్మానుయేల్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. డ్యాన్స్ కాంపిటీషన్‌లో కేజీబీవి కొల్లాపూర్ విద్యార్థినులు మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో జడ్.పి.హెచ్.ఎస్ (జిఎం)
పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కే. లక్ష్మీనారాయణ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ఈ విద్యార్థులు రేపు జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.
?ఈ కార్యక్రమానికి గెజిటెడ్ హెడ్ మాస్టర్లు వనజ మేడం, వాణి మేడం, కరుణ మేడం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగా.. డ్రాయింగ్ విభాగంలో డ్రాయింగ్ టీచర్లు జి. సుధాకర్ సింగ్, బి. అరుణ జ్యోతి జడ్జీలుగా వ్యవహరించారు. అలాగే ఈ పోటీల నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు కుసుమలత ,అరుణ, నాగయ్య , మమత, సహాయకారులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.




# నిమజ్జనం వేడుకల్లో ఆకట్టుకున్న చిన్నారి భక్తి




ఖమ్మం, సెప్టెంబర్ 23 : ఖమ్మం పట్టణం జి ఆర్ ఆర్ శ్రీనివాసం లో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో ఓ చిన్నారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. తలపై వినాయకుడి విగ్రహాన్ని ధరించి, ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాడు.
వినాయకుడి విగ్రహాన్ని తలపై ఉంచుకుని చేతులతో జాగ్రత్తగా పట్టుకొని భక్తిభావంతో ముందుకు సాగుతున్న చిన్నారి దృశ్యం అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్న వయసులోనే గణనాథుడిపై భక్తిని చాటుతూ నిమజ్జన వేడుకల్లో పాల్గొనడం పలువురిని ముచ్చటపరిచింది. ఈ సందర్భంగా అక్కడున్న భక్తులు చిన్నారిని అభినందిస్తూ ఫొటోలు తీసుకున్నారు.
వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తుల సందడితో పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తుల జయజయధ్వానాలు, డప్పు చప్పుళ్ల మధ్య చిన్నారి వినాయకుడిని తలపై ధరించి కనిపించడం నిమజ్జన వేడుకల్లో ప్రత్యేక దృశ్యంగా నిలిచింది. చిన్నారి భక్తికి సంబంధించిన ఈ దృశ్యం పలువురి మనసులను ఆకట్టుకుంది.

# కిమ నాయక్ తండాలో ముగ్గురిపై పిచ్చి కుక్కలదాడి

లింగాపూర్ సెప్టెంబర్ 23(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని కిమ నాయక్ తండాలో పిచ్చి కుక్కలు బీ భీభత్సవం సృష్టించాయి. ఈ పిచ్చి కుక్కల దాడి లో గుగ్లోత్ బలిరామ్,ఆత్రం భీమ్ రావు,టెకం భీము తో పాటు పశువుల పై కుక్కలు దాడి చేశాయి.గాయపడిన వారినిమెరుగైన వైద్యం కొరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.పిచ్చి కుక్కల భయంతో గ్రామస్తులు భయభ్రాం తులకు గురువుతున్నారు దీనికి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.